## జిల్లాలో మాతా శిశు మరణాలను తగ్గించాలి



6లో..

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

శనివారం I ఫిబ్రవరి 2025 పేజీలు 10

# ప్రతి అధికారికి పదవీ విరమణ అనేది తప్పనిసరి


7లో..

### జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 31, ప్రజా జ్యోతి: పదవి విరమణ పొందుతున్న గృహ నిర్మాణ శాఖ ఈఈ దోర్నాల రాజేందర్ పదవి విరమణ మహోత్సవం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఈరోజు పదవి విరమణ పొందుతున్న రాజేందర్ జిల్లా అధికారులతో సమన్వయంతో పని చేశారు.

# ఆడా ఈడా ఎక్కడైనా.. (జే.ఎల్.కే)..దే హవా..!

- కాకతీయ టెక్స్ టైల్ పార్క్ ప్రక్కన కేనాల్ మట్టిని తోడేస్తున్నారు..!
- అధికార పార్టీ ముసుగులో "ఓ చోట నేత" మొరం దందా....
- చూసి చూడనట్టుగా అధికారులు

**సంగెం,(ప్రజాజ్యోతి):** కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ప్రక్కనున్న కేనాల్ మొరం అక్రమ తవ్వకాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది.పరకాల నియోజకవర్గం పరిధిలోని సంగెం మండలంలో మొరం మాఫియా రోజురోజుకూ కొత్తరూపం దాల్చుతోంది.అనుమతులు లేకుండానే అడ్డగోలుగా మొరం అక్రమ తవ్వకాలు చేపడుతూ ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు.రెవెన్యూ,మైనింగ్ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టకపోవడంతో రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ దందా జోరుగా కొనసాగుతోంది.కాగా శుక్రవారం రోజున మెగా కాకతీయ టెక్స్ టైల్ పార్క్ కు అనుకొని ఉన్న కేనాల్ మట్టిని పెద్ద పెద్ద జేసిబిలతో మట్టిని తరలిస్తున్న జే.ఎల్.కే.టిప్పర్లను ఇరిగేషన్ ఏఈ హమీద్ తన సిబ్బందితో పట్టుకొని కాసేపటికి అనుమతి ఉందని వదిలేశారు.కాగా స్థానికంగా ఉన్న కొందరు అధికారులను అడుగగా ఎలాంటి అనుమతులు లేవని తెలిపినట్లు సమాచారం.వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మండలంలో ఉన్న గ్రామాల యువకులు సూచిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి అక్రమ మొరం దందాకు అడ్డుకట్టవేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు





## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం..

**మంగపేట, జనవరి 31(ప్రజా జ్యోతి ):**కోమటిపల్లి, ధోమెడ ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా వీడ్కోలు తెలిపారు. మండలంలోని కోమటిపల్లి, ధోమెడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కనుకుంట్ల సతీష్,కోమాండ్ల రామిరెడ్డి పదవి విరమణ పొందిన నేపథ్యంలో వారికి శుక్రవారం ఆయా పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరవలేనిదని తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు ఈ పాఠశాలలో చాలాకాలం పనిచేసి విద్యార్థులకు సేవలందించారని అన్నారు. అంకితభావంతో పనిచేసి విద్యార్థుల, పాఠశాల ప్రగతికి కృషి చేసిన ఉపాధ్యాయులను సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆయా పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు పదవీ విరమణ పొంది వెళ్లడం బాధగా ఉన్నప్పటికీ ఉద్యోగ నిర్వహణలో తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల విద్యాశాఖ అధికారి మేనక, రాజుపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలాజీ , తిమ్మంపేట,కమలాపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెనక సత్యనారాయణ, గడ్డి శ్రీనివాస్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన



మంగపేట, జనవరి 31(ప్రజా జ్యోతి ):చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో స్కూల్లో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా(స్పర్శ్ లేప్రోసి అవేర్నెస్ కాంపెయిన్ )కుష్టు వ్యాధి గురించి అవగాహన కల్పిస్తూ శుక్రవారం మంగపేట మండలం చుంచుపల్లి లో ర్యాలీని నిర్వహించారు. అలాగే చుంచుపల్లి ఆశ్రం స్కూల్లో స్టూడెంట్స్ అందరికీ కుష్టు వ్యాధి గురించి అవగాహన కల్పించి, దాని గురించిన సమాచారాన్ని అందరికీ తెలియపరుస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో చుంచు పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ యమున, పద్మ హెచ్ వి , ఏఎన్ఎం లు, ఆశలు పాల్గొన్నారు.

# బడా పన్ను బకాయిదారులపై దృష్టి సారించండి



**– బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**
**– ఆర్ఐలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ల తో పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష**

**వరంగల్ సిటీ, జనవరి 31 (ప్రజాజ్యోతి):**
పెద్ద మొత్తంలో పన్ను బాకి ఉన్న గృహ, వాణిజ్య యజమానులపై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఆర్ఐలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ల తో పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పన్ను వసూళ్లు జరగలేదని, ఆర్థిక సం. ముగియడానికి కేవలం రెండు నెలల సమయం మాత్రమే ఉందని, అలసత్వాన్ని వీడి ప్రణాళిక బద్ధంగా సమగ్ర కార్యాచరణ రూపొందించుకొని పన్ను వసూళ్లు చేయాలని అన్నారు. ప్రతి వార్డు, ఆఫీసర్ వారి, డివిజన్ లలో పెద్ద మొత్తంలో బకాయి ఉన్న 200 మంది జాబితా సిద్ధం చేసుకొని, డివిజన్ కు చెందిన కమర్షియల్, రెసిడెన్షియల్ లలో పన్ను వసూళ్లు చేయాల్సిన జాబితాలు సిద్ధం చేసుకొని వెంట ఉంచుకోవాలని, ప్రతి రోజూ మధ్యాహ్నం వరకు రెసిడెన్షియల్, కమర్షియల్ పన్ను వసూళ్లు పూర్తి చేసి పెద్ద మొత్తంలో బకాయి ఉన్న వారి వసూళ్లు జరిపేలా చూడాలని అన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల కోసం నిర్వహించిన సర్వేలో ఎంత చురుగ్గా పాల్గొని విజయవంతం చేశారో, అదే తరహా విధానాన్ని పన్ను వసూళ్ల లో కొనసాగించాలని అన్నారు. ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల లక్ష్యం 11621.26 లక్షలు కాగా ఇప్పటివరకు 4511.32 లక్షలు అనగా 39%, నల్లా పన్ను వసూళ్ల లక్ష్యం 6688.02 లక్షలు కాగా 1084.66 జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ, రెవెన్యూ అధికారులు షహజాది బేగం, శ్రీనివాస్, యూసుఫొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరు పాటించాలి

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**భూపాలపల్లి బ్యూరో జనవరి 31 (ప్రజా జ్యోతి):** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు, కరీంనగర్- మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్ పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ ఎన్నికల, షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేయడంతో జిల్లాలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, జిల్లా పరిధిలో అభ్యర్థులు, ప్రజలు, రాజకీయ నాయకులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని, భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3 నోటిఫికేషన్ రానుందని, మార్చి 8న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని ఎస్పీ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, అందరూ పాటించాలని, ర్యాలీలు, సభలు, సమావేశాలకు సంబంధిత అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని కోరారు. అభ్యర్థులు, నేతలు వారి ప్రచారంలో కులం, మతం పేరుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని, ప్రార్థన స్థలాల్లో ప్రచారం వంటివి చేయకూడదని, ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్దని అన్నారు. అలాగే సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచే విధంగా పోస్టులు పెట్టవద్దని ఎస్పీ కిరణ్ ఖరే కోరారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## మహిళా సంఘాలతో సమావేశం అదనపు కలెక్టర్ సంధ్యారాణి

**నర్సంపేట/ప్రజాజ్యోతి**

శాంతి పట్టణ సమాఖ్య సమావేశం శాంతి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు ముస్కు నీరజ అధ్వర్యం లో శాంతి పట్టణ సమాఖ్య భవనం లో జరిగింది. ఇట్టి సమావేశానికి ప్రత్యేక అతిథి గా విచ్చేసిన వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్, నర్సంపేట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి పాల్గొని స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదగడం కోసం సూచనలు చేసారు. మహిళలు సొంతంగా ఆర్థికంగా వ్యాపారవేత్తలుగా ఎదగాలని, ఒకే రకమైన వ్యాపారాలు కాకుండా కొత్తగా ఆలోచించి ఆ ప్రాంతంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చేలా ఉండే విధంగా వ్యాపారాలు చేపట్టాలని. చిన్న చిన్న టీ స్టాల్స్ ప్రజల అభిరుచికి అనుగుణంగా వ్యాపార మెళకువలు నేర్చుకొని వ్యాపారం ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్ మరియు టీ స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. హోమ్ ఫుడ్ ద్వారా కూడా పెట్టుబడి కంటే ఎక్కువ లాభాలు వస్తాయని మరియు శాంతి పట్టణ సమాఖ్యలోని అన్ని సమాఖ్యలు బ్యాంకు లింకేజీ మరియు వ్యక్తి గత రుణాలు ఇప్పించి సక్రమంగా కట్టుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. బ్యాంకు లింకేజీ లో రికవరీ లో ఎన్ పీఏ లేకుండా అన్ని సంఘాలు కట్టుకుందుకు శాంతి పట్టణ సమాఖ్యను అభినందించారు. ఇట్టి కార్యక్రమానికి పీడీ మెప్మా కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ. రాంచందర్ రావు , డిఎంసి జి. రేణుక, ఏడిఎంసి వహీదా, శాంతి పట్టణ సమాఖ్య కార్యదర్శి హసీనా, కోశాధికారి జి. పద్మ , డిఎల్ఎఫ్ ఆర్ పి మాధవి, సి ఎల్ ఆర్ పి డి సుమలత , సమాఖ్యల అధ్యక్షులు, ఆర్ పి లు పాల్గొనడం జరిగినది.



## కోటగుళ్ళు శిల్ప సంపద అద్భుతం కాగ్ సీనియర్ ఆడిట్ అధికారి శివకుమార్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 31**



కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల శిల్ప సంపద ఎంతో అద్భుతమని కాగ్ సీనియర్ ఆడిట్ అధికారి శివకుమార్ అన్నారు.కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం ఆయన స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. భూపాలపల్లి జిల్లాకు అధికారిక కార్యక్రమంలో భాగంగా వచ్చిన సందర్భంగా కోట గుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోటగుళ్ళు ఆలయం రామప్ప నిర్మాణాన్ని పోలిన విధంగా ఉందని ఇక్కడి శివలింగం ఎంతో అద్భుతంగా ఉందని అన్నారు. ఆలయాన్ని సందర్శించి స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం ఆలయ అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట అసిస్టెంట్ ఆడిట్ అధికారి రవికుమార్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ లు ఉన్నారు.

# అందరివాడు..యువ నాయకుడు మన ఎర్రబెల్లి

**-ప్రతి అడుగు ప్రజల కోసమే.. -సంపాదన కాదు..సేవే ముఖ్యం**

**-ఎమ్మెల్యే గండ్ర స్ఫూర్తితో ప్రజాసేవ -నో బ్యాగ్రౌండ్..స్వయంకృషి నేతగా ఎదుగుదల**

**మొగుళ్లపల్లి జనవరి 31 ప్రజా జ్యోతి:అందరిలో** ఒక్కడిగా..ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండానే..స్వయం కృషితో ఎదిగిన నేతగా ఈ యువ నాయకుడు మన ఎర్రబెల్లి పున్నం చందర్ రావు..ఆయన వేసే ప్రతి అడుగు ప్రజల కోసమే..సంపాదన ముఖ్యం కాదు.. ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఇచ్చిన స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు దూసుకెళుతున్నాడు. మండల కేంద్రానికి చెందిన ఎర్రబెల్లి వినోద-బాపురావులకు ముగ్గురు సంతానం కాగా, రెండవ సంతానంగా మే 16, 1981న మొగుళ్లపల్లి మండల కేంద్రంలో జన్మించిన ఎర్రబెల్లి పున్నం చందర్ రావు ఇంటర్ వరకు విద్యనభ్యసించాడు. చిన్నప్పటి నుంచే వ్యవసాయ పనులకు తల్లిదండ్రులకు ఆసరాగా ఉండే పున్నం చందర్ రావు..1969 నాటి తెలంగాణ ఉద్యమ చరిత్రను తెలుసుకొని, తెలంగాణకు ఆంధ్ర వలసవాద పాలకులు చేస్తున్న కుట్రలపై ఎలాగైనా పోరాటం చేయాలని నిశ్చయించుకున్నాడు. ఈ క్రమంలో 2001లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీలో చేరి రాజకీయ అరంగేట్రం చేశాడు. ఎర్రబెల్లి పున్నం చందర్ రావు ఉద్యమ స్ఫూర్తిని దగ్గరుండి గమనించిన అధిష్టానం ఆయనను పార్టీలో వివిధ హోదాల్లో నియమించింది. 2007లో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా, 2009లో టిఆర్ఎస్ యూత్ మండల జనరల్ సెక్రెటరీగా, 2011లో టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడిగా, 2014లో టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడిగా రెండు పర్యాయాలు నియమించడంతో మండలంలో ఆయన పార్టీని బలోపేతం చేయడంలో తన వంతు ముఖ్యపాత్రను పోషించాడు. ఇదే క్రమంలో ఆయన సింగిల్ విండో డైరెక్టర్ గా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందాడు. అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగాడు. అలాగే 2019లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానంలో పోటీచేసి స్వల్ప మెజార్టీతో ఓటమి చెందాడు. అయినప్పటికీ పట్టు వదలని విక్రమార్కుడిలా 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మొగుళ్లపల్లి ఎంపీటీసీ స్థానాన్ని జనరల్ మహిళకు కేటాయించడంతో తన సతీమణి ఎర్రబెల్లి వనితను రాజకీయ రంగ ప్రవేశం చేయించి భారీ మెజార్టీతో గెలుపొందేలా తన రాజకీయ చతురతను ప్రదర్శించాడు. ఆయన ప్రజల కోసం చేస్తున్న సేవలను మండలంలోని ప్రజలు కొనియాడుతున్నారు.



పేదవారి వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయాలను అందించడం, బహుజన గుళ్ళ నిర్మాణాల కోసం లక్షల రూపాయల్లో విరాళాలు రాయడం, మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాలను అందించడం, హమాలీలకు ఉపాధి కల్పించేందుకు మార్కెటింగ్ శాఖను ఒప్పించి మండల కేంద్రంలో గోడౌన్ నిర్మించడం, గ్రామంలో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు నిర్మించడం, మండల కేంద్రంలో మొగుళ్లపల్లి మండల ప్రజల చిరకాల వాంఛ బస్టాండ్ నిర్మాణాన్ని చేపట్టడం, అలాగే సొంత వ్యయంతో మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న ముళ్ల పొదలను తొలగించి ప్రజలకు ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం, వ్యవసాయ రైతులకు, కూలీలకు ఇబ్బందులు కలగకుండా మండల కేంద్రంలోని ఆరేపల్లి నుండి కొండయ్య కుంట వరకు రోడ్డును వెడల్పు చేసి రహదారిని నిర్మించడం లాంటి ప్రజాసేవ కార్యక్రమాలను చేపడుతూ.. ప్రజల హృదయాలను గెలుచుకున్న ఎర్రబెల్లి పున్నం చందర్ రావును ఉన్నతమైన స్థానంలో చూడాలని మొగుళ్ళపల్లి గ్రా, మండల ప్రజలు ఉవ్విళ్ళూరుతున్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీర్వదించి ఎర్రబెల్లి పున్నం చందర్ రావును ఉన్నతమైన స్థానంలో ఉండేలా చూడాలని గ్రామ, మండల ప్రజలు కోరుతున్నారు.

## విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన యుఇఇయు సిఐటియు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 31**

**గణపురం మండలం చెల్పూర్ లో** చండీగర్ యూపీ విద్యుత్ సంస్థల ప్రైవేటుకరణను వ్యతిరేకంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఇనుగల కుమార్. కేటిపిపి బ్రాంచ్ అధ్యక్షులు ఆధ్వర్యంలో కాకతీయ థర్మల్ పవర్ ఫాంట్ కార్మికులు పేరుమండ్ల కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి నిరసన కార్యక్రమం తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ జెన్కో యూనిట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలువేరు మల్లయ్య. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కోడెపాక



కిరణ్. బ్రాంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్ తుండ్లసురేష్.భూమయ్య . నరసయ్య రాకేష్ .రమేష్ .రాజేందర్ నారాయణ .తదితరులు పాల్గొన్నారు

## ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

**వాజేడు, జనవరి 31, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వైద్య అధికారుల ఆదేశాల మేరకు వాజేడు మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ లో వాజేడు పిహెచ్ సి వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటుచేసి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులకు సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించారు. అనంతరం లెప్రసీ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించి ఫిబ్రవరి 13వ తారీకు వరకు అన్ని గ్రామ పంచాయతీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్. కె.బి.జ్యోతిర్మయి, హాస్టల్ వార్డెన్



తిరుపతమ్మ, వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, రఘు, హెల్త్ అసిస్టెంట్ లు చిన్న వెంకటేశ్వర్లు, శేఖర్, ఆశా కార్యకర్త లక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి

**ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు**

**వాజేడు, జనవరి 31, ప్రజాజ్యోతి:** వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్(ఎఫ్.పి.ఎస్.టి) ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగిన భౌతిక రసాయన శాస్త్రం ఆన్ లైన్ పరీక్షలో ప్రథమ బహుమతిని వాజేడునాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రుద్ర రోషిని పొందగా, ద్వితీయ బహుమతిని ఏజిహెచ్ఎస్ పెద్ద గొల్లగూడెం పాఠశాల విద్యార్థిని జి.దీప్తిక, తృతీయ బహుమతిని వాజేడు కేజీబీవీ విద్యార్థిని ఏ.ఐశ్వర్య లు బహుమతులు పొందడంతో వారిని శుక్రవారం ఎంఈఓ వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు ఆనందరావు లు అభినందించారు. ఈ సందర్భంగా



ఎంఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిజ జీవితంలో సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని, సైన్స్ పై మక్కువ పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు ఆనందరావు మాట్లాడుతూ రాబోయే కాలమంతా శాస్త్ర సాంకేతికథ పైనే ఆధారపడి ఉంటుందని, అందుకనే విద్యార్థులు ఇప్పటినుండే సాంకేతిక అంశాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగాలని, గతంలో పరీక్షలు అంటే పెన్ను, పేపర్ విధానం ఉండేదని, ప్రస్తుతం ఆన్ లైన్ ద్వారానే పరీక్షలు జరుగుతున్నాయని, ఆన్ లైన్ విధానానికి విద్యార్థులు జంకకుండా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. ఆన్ లైన్ లో పరీక్ష నిర్వహించిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప్ సింగ్, ఆనంద్, రవి కుమార్, కుమార్ బాబు, రాజేష్, రోజారాణి, నాగలక్ష్మి, వెంకటేశ్వర్లు, నర్సింగరావు, ఈశ్వర్ రావు, తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ కు అంతరాయం

**మొగుళ్లపల్లి జనవరి 31 ప్రజా జ్యోతి :**మండలంలోని మొట్లపల్లి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం7 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సంజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవిఏ పరిధిలో చెట్ల కొమ్మల నరికివేత కార్యక్రమం ఉన్నందున విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు. కావున వినియోగధారులు రైతులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ సర్కార్

**బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ చింతకింది సురేష్**



**మొగుళ్లపల్లి జనవరి 31 ప్రజా జ్యోతి:ఎన్నికల** సమయంలో ఓట్ల కోసం ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోందని బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ చింతకింది సురేష్ ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీలు, 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో గ్రామ, వార్డు సభలను నిర్వహించి ప్రజలకు తీర్చలేని ఆశలు పెడుతూ నిరాశకు గురి చేస్తోందన్నారు. కాంగ్రెస్ నాయకులు, అధికారులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు.. పింఛన్లు విద్యార్థులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని సురేష్ డిమాండ్ చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాలను అమలు చేస్తున్నామంటూ మోసం చేయడానికి ప్రయత్నాలు చేస్తోందన్నారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు ఆశలు కలిగిస్తోందని ఎద్దేవా చేశారు. కొత్తగా ఇస్తామంటున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, రైతు భరోసా పథకాలు ఇప్పట్లో వచ్చే అవకాశాలు లేవని స్పష్టం చేశారు. కేవలం ప్రచారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వార్డు సభలను నిర్వహించిందన్నారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేసే వరకు బీజేపీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని చింతకింది సురేష్ స్పష్టం చేశారు.

## అంగన్వాడి అప్ గ్రేడేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

పాలకుర్తి జనవరి 31( ప్రజా జ్యోతి ) జిల్లా పరిషత్ హై స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలలో చేపడుతున్న మరమ్మత్ పనులను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థల) పింకేష్ కుమార్ అధికారులకు సూచించారు. మండలంలోని దర్గపల్లి, విస్నూర్, చెన్నూరు పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను శుక్రవారం సందర్శించి పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో మైనర్ రిపేర్స్ లను వెంటనే చేపట్టాలన్నారు అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారులకు, ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి నాణ్యతను పరిశీలించాలన్నారు. పనులు పూర్తయినట్లు అధికారులు ఫోటోలతో సహా నివేదికలు అందించాలన్నారు. అదనపు కలెక్టర్ తో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఫ్లోరెన్స్, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ ఆవిష్కరణ



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 31** గణపురం మండలం చెల్పూర్ లో కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కేటిపిపి లో శుక్రవారం తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ ని చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూపతి శ్రీనివాస్, కార్యదర్శి బండ రామచందర్ నాయకులు కే రవి, అజీజ్ ఖాన్ అఫ్జల్, సూరారపు శ్రీనివాస్ రావు, సిరికొండ మహేష్, రెడ్డి ప్రణయ్, ఇ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# "హలో బిసి చలో వరంగల్" ను విజయవంతం చేయాలి

**- టీ.బిసి.ప్రజాసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య**

**- సంగెంలో బిసి యుద్ధభేరి పోస్టర్ ను ఆవిష్కరించిన బిసి నాయకులు**



**సంగెం,(ప్రజాజ్యోతి):** వచ్చే నెల రెండో తారీఖున జరగబోయే బీసీ రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభకు బిసి నాయకులు అధిక మొత్తంలో పాల్గొని విజయవంతం చేయాలని బిసి ప్రజాసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున బిసి యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ మండల కేంద్రంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు రాజయ్య యాదవ్, గూడా సుదర్శన్ రెడ్డి, బొల్లాబోయిన కిషోర్, కుమారస్వామి, పద్మశాలి సంఘం నాయకులు ఇప్పకాయల చిన్ని, రజక సంఘం నాయకులు మునకుంట్ల మోహన్, సంఘం నాయకులు పులి వీరస్వామి గౌడ్ కోడూరి సదయ్య, కోడూరి వెంకట్ సర్పంచ్ లు గుండేటి బాబు కావటి వెంకటయ్య, రాజకుమార్, ఇమ్మడి రవి, దేవేందర్, బిసి సంఘం

# లక్ష డప్పులు వేల గొంతుకలు సభను విజయవంతం చేయండి..

**నంది అవార్డు గ్రహీత ప్రజా కవి మిట్టపల్లి సురేందర్**

**కోట గుళ్ళ లో పోస్టర్ ఆవిష్కరణ**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 31** లక్ష డప్పులు వేల గొంతుకలు సభను విజయవంతం చేయాలని నంది అవార్డు గ్రహీత ప్రజా కవి మిట్టపల్లి సురేందర్ అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలోని కోట గుళ్ళు లో సభ పోస్టర్లను ఆవిష్కరించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చివరి దశకు చేరిందని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ జరిగి తీరాల్సిందే అని ఫిబ్రవరి ఏడవ తేదీన హైదరాబాద్ మహానగరంలో లక్ష డప్పులు వేల గొంతుకలు అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ ఉద్యమం మహోన్నతమైనదని ఈ ఉద్యమానికి తెలంగాణ రాష్ట్రంలోని కవులు కళాకారులు, మేధావులు, విద్యావేత్తలు, ఆయా కుల సంఘాల పెద్దలు మద్దతుగా ఫిబ్రవరి ఏడవ తేదీన నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మాదిగ పల్లె నుండి డప్పు సంకనేసుకుని హైదరాబాదు మహానగరాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న, అడువాల తిరుపతి పటేల్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ దూదపాక శంకర్ కక్ర రగోత్తం రెడ్డి దూద పాక అఖిల్ పున్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# దుర్గమ్మ తల్లి పండుగ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన పరు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**దుర్గమ్మ తల్లి పండుగ మహోత్సవ ఆహ్వాన పత్రిక లను ఆవిష్కరించిన ఎస్. ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.**

**రాయపర్తి, జనవరి 31 ,ప్రజా జ్యోతి.**



రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఫిబ్రవరి 13,14 వ తేదీలలో జరుగుతున్న దుర్గమ్మ పండుగ తల్లి ఉత్సవాలు సందర్భంగా శుక్రవారం మైలారం గ్రామానికి చెందిన ముదిరాజ్ కుల సంఘము నాయకులు హైదరాబాద్ తన కార్యాలయం లో ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు వరుపాటి శ్రీనివాస్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వా నించిన ముదిరాజ్ సంఘము సర్పంచ్ బోయిని కుమార్, ఉపాధ్యక్షుడు ఈర్ల మల్లయ్య, సంఘము పెద్ద బోయిని కొమురయ్య, కార్యదర్శి బోయిని చిన్న కుమార్, కనుకుట్ల సోమయ్య, ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, కిరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీ.సీ రాజకీయ యుద్ధభేరికి తరలిరావాలి

**ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు.**

**రాయపర్తి, జనవరి 31, ప్రజా జ్యోతి.**

హలో ముదిరాజ్ -ఛలో వరంగల్ ఫిబ్రవరి 2 తేదిన జయశంకర్ ప్రాంగణం, ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో జరగనున్న బీసీ రాజకీయ యుద్ధంభేరి సభ కు అధిక సంఖ్యలో తరలి రావాలని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలో యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. బి.సి. నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన ఇ.డబ్లు.ఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలి. బి.సి.ల రక్షణ కోసం అట్రాసిటీ చట్టం తేవాలి. .సి. విద్యార్థులకు పూర్తి ఫీజు రీ-ఎంబర్స్మెంట్ చెల్లించాలి. చేతి కులవృత్తులను పరిశ్రమలుగా గుర్తించి ప్రోత్సహించాలి. బి.సి. పేద బిడ్డలకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలి. అధిక సంఖ్యలో ముదిరాజ్ లు అందరూ పాల్గొన్న గలరని కోరడైనది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ యూత్ అధ్యక్షులు నర్సింహుల రమేష్, మండల ఉపాధ్యక్షులు కాశికుంట్ల యాకయ్య, సోడెపు ఉప్పలయ్య, కుక్కల సురేష్, బాధ రవి, యాకయ్య, సంతు తదితరులు పాల్గొన్నారు.



# గ్రీన్ ఫీల్డ్ హైవే లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తాం



**టేకుమట్ల జనవరి 31 ప్రజాజ్యోతి న్యూస్**

గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూముల కోల్పోతున్న రైతులకు పై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని భూపాలపల్లి రెవిన్యూ డివిజన్ అధికారి రవి తెలిపారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో రామకృష్ణాపూర్(టీ) గ్రామానికి చెందిన రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్డిఓ రవి హాజరైవారు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే కింద భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భూముల విలువలు పెంచడానికి కార్పొరేషన్ కింద దరఖాస్తు సమర్పించడం జరిగిందని రైతులకు న్యాయం చేయడమే మా బాధ్యత అని వారు అన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ విజయలక్ష్మి, ఆర్ఐ సంతోష్, కార్యాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్నగర్ గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్కు వినతి పత్రం అందించిన గ్రామస్తులు

**రాయపర్తి, జనవరి 31 ,ప్రజాజ్యోతి:**



వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాయపర్తి మండలం,మహబూబ్ నగర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాయపర్తి పట్టణం నుండి మహబూబ్ నగర్ గ్రామం వరకు పి.ఆర్ రోడ్డు నిర్మాణం, మరియు,గ్రామంలోని ప్రధాన సమస్యలపై శుక్రవారం వినతి పత్రం కలెక్టర్ కు అందజేయగా అందుకు సానుకూలంగా స్పందించి, అధికారులతో మాట్లాడి,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఏ.ఎం.సి చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి సోమనాధ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి,మండల ముఖ్య నాయకులు:- ఏ.సి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సంగునూరి అశోక్ కుమార్, కూందురు గోపాల్ రెడ్డి,భగవాన్, ఐరెడ్డి ఎల్లా రెడ్డి, మరియు మండల ముఖ్య నాయకులు,మహబూబ్ నగర్ గ్రామస్తులు,తదితరులు, పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి, జనవరి 31, ప్రజా జ్యోతి.**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ముత్యం రవీందర్ అక్షయ వివాహం తొర్రూర్ శ్రీనివాస గార్డెన్స్ లో జరుపగా ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# హెల్మెట్ ధరించండి సురక్షితంగా ప్రయాణం చేయండి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి బ్యూరో జనవరి 31 (ప్రజాజ్యోతి)**

జిల్లాలో రహదారి భద్రత వారోత్సవాల్లో సంయుక్తంగా నిర్వహించిన భద్రత అవగాహనపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పలువురు అధికారులు పాల్గొని ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం నిమిత్తం ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలందరూ హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత మరియు వాహనాల పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన పలువురు డ్రైవర్లకు ఉచిత కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలు కాపాడుకోవడానికి అవకాశం ఉందని దేశంలో సగటున 70% రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనాలు దారులు హెల్మెట్ లేక ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాహదారులు



తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, రవాణాశాఖ అధికారి మహమ్మద్ సందాని,అదనపు ఎస్పీ బోనాల కిషన్, డీఎస్పీ సంపత్ రావు, సిఐలు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్ కు సమ్మర్ యాక్షన్ ప్లాన్

**– విద్యుత్ ఎస్ఈ నరేష్ – ట్రాన్సఫార్మర్ ను పరిశీలించిన ఎస్ ఈ**

**మరిపెడ,జనవరి31(ప్రజాజ్యోతి)**

రానున్న వేసవి లో మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించెందుకు నిరంతర విద్యుత్ సరఫరా కు సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేసినట్లు ఎన్పీడీసీఎల్ మహబూబాబాద్ ఎస్ ఈ నరేష్ అన్నారు.శుక్రవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని బోడా అమృతండా శివారులో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఏర్పాటు చేసిన 100 కెవి ట్రాన్స్ఫార్మర్ ను ఎస్ఈ నరేష్ పరిశీలించారు.అనంతరం తొర్రూర్ డివిజనల్ అధికారి మధుసూదన్ తో కలిసి సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరా లో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా మందస్తు ప్లాన్ చేసుకుంటున్నట్లు తెలిపారు.మరిపెడ లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య ఎక్కడెక్కడ ఉన్నదో గుర్తించామని సమ్మర్ యాక్షన్ లో భాగంగా ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.టౌన్ లో ఒకటి 160కెవిఏ, నాలుగు 100 కెవిఏ లు, మరిపెడ రూరల్ లో ఇరవై ఆరు



25కేవీఏ లైటింగ్ డి టి ఆర్ లను సమ్మర్ ప్లాన్ లో ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల్లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య లేకుండా పరిష్కరించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశం లో మరిపెడ సబ్ డివిజన్ ఏడిఈ బి.అజయ్,ఏఈ లు పావని,నవ్య ఉన్నారు.

# టేకుమట్ల మండల పద్మశాలి సంఘం అధ్యక్షులుగా దూడం రాజు

**టేకుమట్ల జనవరి 31 ప్రజాజ్యోతి న్యూస్ :**

మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం చేనేత విభాగం నాయకులు ఆడెపు సంపత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం టేకుమట్ల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగొంద రాజేంద్రప్రసాద్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్డగట్ల శ్రీధర్, యువజన విభాగం రాష్ట్ర నాయకులు శ్రావణ్ హాజరైనారు. పద్మశాలి మండల అధ్యక్షులుగా అధ్యక్షులు దూడం రాజు,ఉపాధ్యక్షులు ఆడిచర్ల బలరాం,ప్రధాన కార్యదర్శి కుడికాల రాజేందర్,సహాయ కార్యదర్శి ఆనందపు రాజేందర్,కోశాధికారి నాగుల సాంబశివుడు, ప్రచార కార్యదర్శి డాక్టర్ పెంట రంజిత్ కుమార్,కార్యవర్గ సభ్యులుగా గాజుల ఓదెలు,ఊషకోయాల శంకర్,కోమాకుల హనుమంతు,పెంట రంజిత్,బండి మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం దూడం రాజు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులకు వివిధ గ్రామాల చేనేత సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండలంలోని వివిధ గ్రామాల్లోని పద్మశాలి కులస్తులు దూడం రాములు,నామాని రాజేందర్,పెండం శ్రీనివాస్,మహేందర్, సదానందం,శంకర్, రాయమల్లు, రమేష్, సాంబయ్య,సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

**భూపాలపల్లి బ్యూరో జనవరి 31 (ప్రజాజ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కులదేవత ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య యువజన సంఘం భవనంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత కు అర్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి భక్తి పాటలు, లలిత సహస్రనామాలు, హనుమాన్ చాలీసా కార్యక్రమాలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు పూజారి శ్రీరామ్ మూర్తి శర్మ తీర్థ ప్రసాదాలు వితరణ చేసి భక్తులకు ఆశీర్వాదాన్ని అందజేశారు. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిటికేసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ, సంఘ ఉపాధ్యక్షుడు నర్సిన కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి ముక్తి మనోజ్,కోశాధికారి ఇమ్మడి జగదీశ్వర్, సహాయ కార్యదర్శి ఆకుల రాందాస్, నాగభూషణం తో పాటు ఆర్యవైశ్య మహిళ లు, పలువురు భక్తులు పాల్గొన్నారు.



# మరిపెడ ఏడిఈ గా బాధ్యతలు స్వీకరించిన అజయ్

మరిపెడ,జనవరి31(ప్రజాజ్యోతి)



మరిపెడ ఏడిఈ గా అజయ్ శుక్రవారం మరిపెడ సబ్ డివిజన్ కార్యాలయం లో తొర్రుర్ డి ఈ మధుసూదన్ నుండి బాధ్యతలు స్వీకరించారు. మరిపెడ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖలో సాధారణ బదిలీ లో భాగంగా ఏడిఈ లోక్ నాథ్ రెడ్డి నిజామాబాద్ సర్కిల్ కు బదిలీ అయ్యారు.మరిపెడ మండలం లోని ఎల్లంపేట ఏఈ గా విధులు నిర్వహిస్తున్న అజయ్ ను మరిపెడ ఏ డి ఈ గా అదనపు బాధ్యతలో నియమించారు.మరిపెడ,చిన్న గూడూరు ఏఈ లు పావని,నవ్య,సబ్ ఇంజనీర్ లు మహముద్,రూబీనా, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## బోలుగొడ్డు సారయ్య ను పరామర్శించిన ప్రదీప్ రావు



**వరంగల్ సిటీ, జనవరి 31 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన మాజీ కౌన్సిలర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొలుగొడ్డు సారయ్య సతీమణి విమలా దేవి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు శుక్రవారం వారి నివాసానికి వెళ్లి విమలాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు కర్నె రవీందర్, కందిమల్ల మహేష్, బొరిగం నాగరాజు, ఆరే కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**వర్ధన్నపేట మండలం** రాంధన్ తండ కి చెందిన గుగులోతు జిట్టి మనుమరాలు గుగులోత్ నందిని గురువారం బావి లో పడి మరణించగా పోస్ట్ మార్టం వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారితో పాటు వర్ధన్నపేట టీఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ స్టేట్ మీడియా ఇన్చార్జిగా నాంపల్లి యాదవ్

**వరంగల్ ,(ప్రజాజ్యోతి):**

నేషనల్ యూనిట్ కాంగ్రెస్(ఎన్ యు సి)జాతీయ అధ్యక్షుడు జూగల్ కిషోర్ ఉపాధ్యాయ,వరంగల్ జిల్లా తెలంగాణ రాష్ట్రానికి చెందిన అపరాతి నాంపల్లి యాదవ్ ని,తెలంగాణ స్టేట్ మీడియా ఇన్చార్జిగా నియమించినట్లు శుక్రవారం ప్రకటించారు.నియమితులైన ఆపరాతి నాంపల్లి యాదవ్ మాట్లాడుతూ,నా నియామకానికి సహకరించిన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్,జాతీయ అధ్యక్షుడు జూగల్ కిషోర్ ఉపాధ్యాయ,రాష్ట్రంలో పనిచేస్తున్న సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర మంత్రులను స్టేట్ టీం తో కలవబోతున్నామని ఈ సందర్భంగా తెలిపారు



# వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**భీమదేవరపల్లి జనవరి 31 ప్రజా జ్యోతి....** వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం మండలంలోని ముల్కనూరు, కొత్తకొండ ఆర్యవైశ్య సత్రంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం కొత్తకొండ ఆర్యవైశ్య సత్రంలో నీ దేవాలయంలో అభిషేకాలు, వాసవి పారాయణం,ముల్కనూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంచురిస్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు.కొత్తకొండ వేలేర్ తదితర మండలాల నుండి గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు అ%శీ%చూరి సదానందం,ముల్కనూర్ ఆర్యవైశ్య సంఘం ,అధ్యక్షులు అంచూరి వెంకట్రాజం, కార్యదర్శి బల్లు రమేష్ , గౌరిశెట్టి వెంకన్న ,అయిత రవీందర్ , వెలగందుల బుచ్చన్న,కార్యవర్గ సభ్యులు ,గంప రాజమౌళి, భూపతి సుధాకర్



,భూపతి వీరన్న ,గంప రమేష్ , సుద్దాల సరళ ,భూపతి నిర్మల ,అంచూరి ప్రదీపా దేవి , బల్లు అనిత ,భూపతి పరమేశ్వరి ,భూపతి చండిక వంగర సభ్యులు చొల్లేటి, వేణు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల కోసమే కాంగ్రెస్ సంక్షేమ పథకాల డ్రామా

**బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ.**

**శాయంపేట జనవరి 31 ప్రజా జ్యోతి :** స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అంటూ ప్రజలను మోసం చేస్తు డ్రామాలు చేస్తున్నారని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ వాపోయారు. శుక్రవారం మండలంలోని తహరాపూర్ గ్రామంలో బిజెపి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పుకుంటున్న ఆరు గ్యారెంటీలు అనే పథకాలు వట్టి డొల్ల పథకాలని వారు చెప్పుతున్న ఆరు గ్యారెంటీలో ఏ ఒక్కటి సరిగా అమలు కావడం లేదని అన్నారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని గొప్పగా గ్రామసభలు నిర్వహించారు. కానీ అది నిజంగా పేద ప్రజల కొరకు అమలు చేసే పథకాలు కావని అమలు చేసే ఉద్దేశం ఉంటే



భూపాల్ పల్లి నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల్లో పథకాలు అమలు చేసి చూపెడితే ప్రజలు నమ్ముతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, కుక్కల మహేష్, భూత అధ్యక్షులు కుక్కల తిరుపతి, బండి ప్రవీణ్, నిమ్మల రాజకుమార్, కుక్కల రమేష్, రేణుకుంట్ల చిరంజీవి, రాస తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గర్జన ను విజయవంతం చేయాలి

**తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు జయ్**

**శాయంపేట జనవరి 31 ప్రజా జ్యోతి :** ఫిబ్రవరి 2 న ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరగబోయే బీసీ గర్జనను విజయవంతం చేయాలని తీన్మార్ మల్లన్న టీం తీన్మార్ జయ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గర్జనలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలి బీసీలకు కులగనన ప్రకారం రిజర్వేషన్ పార్లమెంటులో కల్పించాలి. ఎలక్షన్లో బీసీలు స్థానిక సంస్థల ఎలక్షన్లో కులగనన రిజర్వేషన్ల ప్రకారమే రిజర్వేషన్ అమలయ్యాక స్థానిక ఎలక్షన్లో పెట్టాలి. బీసీలు రాజ్యాధికారానికి ఎదగాలని బీసీలు అందరూ వచ్చి పోరాటం చేసి బీసీ సంఘాలు బీసీ కులాలు రాజకీయ పార్టీ లలో ఉన్న బీసీ నాయకులందరూ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఏకమై బీసీ రాజ్యాధికారానికి



పోరాటం చేసి రాజ్యాధికారాన్ని సాధించుకోవడం కోసం గర్జన నిర్వహించబడుతుందన్నారు ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర వ్యవస్థాపక నాయకుడు తెలంగాణ కొమురయ్య, బీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షుడు ఉప్పు నరసయ్య, అడప ప్రభాకర్, అధికార ప్రతినిధి మాడిశెట్టి చిర, రవిపాల్, పరమాత్మ, మహేందర్, ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

# గౌరవెల్లి రిజర్వాయర్ కుడి కాలువ డిజైన్ మార్చండి

**మంత్రివర్యా మార్పు చేయండి**

**భీమదేవరపల్లి జనవరి 31 ప్రజాజ్యోతి....** గౌరవెల్లి రిజర్వాయర్ కుడి కాలువ డిజైన్ మార్చి రైతులకు న్యాయం చేయాలని తాహసిల్దార్ కు కొత్తకొండ గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు .కొత్తకొండ పరిధిలో ధర్మారం రోడ్డులో గల ఆర్డిఓ ఫైల్ నెం: జి2/644/2024 ప్రకటనలో సేకరణ నెం:44 నుండి 47 వరకు గల కాలువ రోడ్డు పక్కగా వెళుతుంది.ఇక్కడ వ్యవసాయం చేసే రైతులు ఈ భూమి మినహా వేరే ఆదాయ వనరు లేనివారు.చిన్న కమతాలు కలిగిన సన్నకారు రైతులు.గతంలో నిబంధనలను అతిక్రమించి మిషన్ కాకతీయ పథకంలో భాగంగా పెంచిన మత్తడి ఎత్తు కారణంగా ప్రతిఏటా ముంపుకు గురి కావడం వల్ల నష్టం పొందుతున్నారు.ఇపుడు రైతుల భూములకు పై వైపు కాలువ వెళ్ళడం వల్ల ఇటు కాలువ , కింద ముంపు వల్ల రెండు విధాల నష్టం జరుగుతుంది.కాబట్టి అలైన్మెంట్ కింది వైపుకు మార్చితే కేవలం ఒకవైపు మాత్రమే రైతులకు నష్టం ఉంటుంది.మార్చకపోతే దాదాపు 50 మంది రైతులకు వ్యవసాయ పనులు నిర్వహించడంలో కాలువ ప్రధాన అడ్డంకిగా ఉండి,పంటలు వేయడానికి గానీ,బయటికి తీయడానికి గానీ ఇప్పటికే వ్యవసాయం ఆర్థిక భారంగా మారిన క్రమంలో కాలువ ద్వారా 50 మంది రైతులకు మరింత ఆర్థిక భారాన్ని కలుగజేస్తుంది.కాబట్టి కాలువ అలైన్ మెంట్ మార్పు కోసం , సిద్ధం రాజిరెడ్డి,బతుకమ్మ బండ,



చంటయ్యపల్లి గ్రామంలో రైతులకు ప్రత్యామ్నాయ తక్కువ నష్టం కలిగే విధంగా కాలువ ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కు స్థానిక నాయకులు పిడిశెట్టి శ్రీనివాస్ తదితరులు దరఖాస్తు చేసుకున్నారు . ఇట్టి కెనాల్ డిజైన్ స్థానిక శాసనసభ్యులు ,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని కెనాల్ డిజైన్ మార్చాలని స్థానికులు కోరుతున్నారు .

## క్యాలెండర్ ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**భీమదేవరపల్లి జనవరి 31 ప్రజాజ్యోతి....** తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి సానుకూలంగా స్పందించారు . తదుపరి సమావేశంలో ఉద్యోగుల సమస్యల పై చర్చించి పరిష్కరిస్థామనీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక శాఖ కాంట్రాక్ట్,అవుట్ సోర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఏఐటీయుసి రాష్ట్ర నాయకులు వి ఎస్ బోస్ ,తెలంగాణ పర్యాటక శాఖ కాంట్రాక్ట్ ,అవుట్ సోర్స్ ఉద్యోగుల సంఘం జనరల్-సెక్రటరీ సబ్బు రాజమౌళి ఉద్యోగులు ,శంకర్ రావు ,బల్వీర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## పదవీవిరమణ పొందిన పోలీసులకు సన్మానం



**భీమదేవరపల్లి జనవరి 31 ప్రజా జ్యోతి....** పదవి విరమణ పొందిన పోలీసులకు సిపి కార్యాలయంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు శుక్రవారం వరంగల్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్. ఐ లు సారంగపాణి, రవీందర్, రమేష్, గోవర్ధన్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ అంబర్ కిషోర్ ఝా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీసేవలను నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని పదవీ విరమణ తర్వాత కూడా మీ గౌరవం తగ్గదని, ఆరోగ్యం శ్రద్ధ వహించాలని నిత్యం వ్యాయామం కొరకు కొద్ది సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సురేష్ కుమార్, ఏసీపీ పార్థసారథి, సురేంద్ర, ఆర్.ఐలు సతీష్ , శ్రీనివాస్ ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 50 లీటర్ల గుడుంబా పట్టివేత

**శాయంపేట జనవరి 31 ప్రజా జ్యోతి :** గుడుంబా తరలిస్తున్న ఇద్దరు మహిళలు అరెస్ట్, ఎస్సై జక్కుల పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మండలంలోని జోగంపల్లి గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహించుకొని కొప్పుల గ్రామానికి చేరుకోగా ఇద్దరు మహిళలు సంచులు పట్టుకొని అనుమానాస్పదంగా కనబడడంతో వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుండి 50 లీటర్ల గుడాంబాను స్వాధీన పరుచుకొని ఇద్దరు మహిళలు అరెస్టు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.



# వివరణ కొరకై ఫోన్ చేయగా స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారి

**తెర వెనుక అ అధికారైన...?**
**ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ వెనుక అధికారైన...!**
**ఇళ్లు నిబంధనలకు చెల్లు..!**
**అడ్డగోలు కట్టడాలను పట్టించుకోని అధికారులు**
**నిబంధనలు కొందరికే అన్నట్టుగా వ్యవహార శైలి**
**టౌన్‌ప్లానింగ్ విభాగం తీరుతో విస్తుపోతున్న జనం**

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** ఇది నర్సంపేట పట్టణంలోని నిర్మిస్తున్న ఇల్లు. పంట కాలువను, ప్రభుత్వ భూములను,ఆక్రమిస్తూ ఈ ఇంటి నిర్మాణం చేపడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పైగా దీనికి ఎలాంటి అనుమతుల్లేవని అధికారులే స్వయంగా చెబుతున్నారు. అయినా ఇంటి నిర్మాణం దాదాపు సగానికి పైగా పూర్తయింది. ఇదేమిటని అడిగితే.. ఇంటి నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చామని అధికారులు సమాధానమిస్తున్నారు.ఇలాంటి నిర్మాణాలు నర్సంపేట మునిసిపాలిటీ పరిధిలో కొల్లలుగా ఉన్నాయని తెలుస్తోంది. అధికారులు వీటి వంక కనీసం కన్నెత్తి చూడటం లేదన్న విమర్శలు ఉన్నాయి. అధికారులు అన్నింటి పట్ల ఇదేవిధంగా వ్యవహరిస్తున్నారా అంటే అదీ లేదు. చాలా ఇంటి నిర్మాణాలకు సంబంధించి నిబంధనలు సరిగా లేవంటూ అనుమతులు మంజూరు చేయటం లేదు. ఒకే మునిసిపాలిటీ పరిధిలోని కొన్ని నిర్మాణాల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న అధికారులు, మిగతా వాటిని చూసీ చూడనట్లుగా ఎందుకు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అడిగింది సమర్పించు కోలేని వారి పట్ల ఓ విధంగా, అనుకూలంగా ఉన్న వారి పట్ల మరోవిధంగా వ్యవహరిస్తూ అధికారుల పక్షపాతం చూపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

**కొన్నింటికే ఎందుకు...?**

ఇంటి నిర్మాణం చేపట్టే యజమానులు సంబంధిత మున్సిపాలిటీ నియమ నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. సెంటున్నర, ఆపైన స్థలంలో ఇంటిని నిర్మించే ప్రతి నిర్మాణదారుడు మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం ఇంటి ప్లానుతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఏ ఒక్క నిబంధన సరిగా లేకపోయినా మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారులు దరఖాస్తును వెనక్కి పంపుతారు. దీనిని షార్ట్‌ఫాల్ అంటారు. ఇలాంటి షార్ట్‌ఫాల్ దరఖాస్తులు మున్సి పాలిటీ పరిధిలో కొంత వరకు ఉన్నట్లు తెలుస్తోంది. అధికారులు తీరుతో షార్ట్‌ఫాల్ దరఖాస్తులకు సంబంధించి నిర్మా ణదారులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. నిబంధనలు లేవంటూ తమని నెలలుగా తిప్పుతూ అనుమతులు ఇవ్వటం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు సెంటున్నర లోపు ఇళ్లు కట్టుకునే వారి పట్ల కూడా మున్సిపాలిటీ అధికారులు ఇదే తీరుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి సెంటున్నర లోపు స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టే వారు ఎలాంటి అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదు. కానీ బ్యాంకు లోను వస్తుందన్న ఆశతో చాలా మంది పేద, మధ్య తరగతి వారు మున్సిపాలిటీ అనుమతులు కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇలాంటి వారి విషయంలో కూడా సంబంధిత మున్సిపల్ అధికారు లు దరఖాస్తులను షార్ట్‌ఫాల్‌లో పెడుతున్నట్లు సమాచారం. డబ్బులు దండిగా ఉండి, అడిగినంత ఇచ్చేవారు నిబంధనలను ఉల్లంఘించి కట్టుకుంటున్నా మున్సిపాలిటీ అధికారులు పట్టించు కోవటం లేదని, డబ్బులు సమర్పించుకోలేని పేద, మధ్య తరగతి వారి ఇంటి నిర్మాణ దరఖాస్తులను మాత్రం పెండింగ్‌లో పెడుతూ సతాయిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**నిబంధనలు కొందరికేనా..?**

సాధారణంగా ఇంటి నిర్మాణదారులు అనుమతుల కోసం మున్సిపాలిటీకీ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. వీటిని సంబంధిత ప్లానింగ్ అనుమతుల కోసం మున్సిపాలిటీకి పంపించాల్సి ఉంటుంది. దరఖాస్తులను అలా పంపించకుండా వార్డు పరిధిలోనే నిలిపివేస్తే 15 రోజుల తర్వాత డీమ్డ్‌గా చూపుతాయి. డీమ్డ్ అంటే అనుమతులు నిరాకరించినట్లు కాదు, అలా అని అనుమతులు మంజూరు చేసినట్లు కాదు. దరఖాస్తు చేసుకున్న యజమానులు మాత్రం ఇంటి నిర్మాణాలను చేపడుతున్నారు. అయితే ఇదంతా ఓ పద్ధతి ప్రకారం అధికారులు, సచివాలయ ప్లానింగ్ ఉద్యోగులు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. నిర్మాణ అనుమతుల కోసం చేసుకున్న దరఖాస్తులను అధికారుల సాయంతో సచివాలయ ప్లానింగ్ ఉద్యోగులు పైకి పంపించకుండా నిలిపివేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా కావాలని 15 రోజులు నిలిపివేస్తుండటంతో అవన్నీ డీమ్డ్ కింద పడిపోతాయి. ఇలాంటి డీమ్డ్ దరఖాస్తులు దాదాపు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో కొన్ని ఉన్నట్లు తెలుస్తోంది. ఇలాంటి డీమ్డ్ దరఖాస్తులుగా ఉన్న వాటికి సంబంధించిన ఇంటి నిర్మాణాలను పరిశీలించి వాటిని అధికారులు నిలిపివేయాల్సి ఉన్నా పట్టించుకోవటం లేదు. ఇలాంటి నిర్మాణాలు ఎక్కువగా రోడ్డులోని, మల్లంపల్లి రోడ్డు, నెక్కొన రోడ్డు, మాదన్నపేట రోడ్డు, వంటి ప్రాంతాల్లో జరుగుతున్నాయని తెలుస్తోంది. మున్సిపాలిటీ నుంచి అనుమతుల్లేకపోయినా వీటి నిర్మాణాలు నిరభ్యంతరంగా ఎలా సాగుతున్నాయనే సందేహాలు వెలువడుతున్నాయి. నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణాలకు అనుమతులు రావు కాబట్టి తామే డీమ్డ్ కిందకు వెళ్లేలా అధికారులే చేయిస్తున్నారని తెలుస్తోంది. అందుకు ప్రతిఫలంగా ఆయా ఇంటి నిర్మాణదారుల నుంచి డబ్బులు దండుకుంటూ అనుమతుల్లేని నిర్మాణాలు కొనసాగేలా సాయం చేస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.ఇంటి నిర్మాణదారులు అనుమతులు కోసం దరఖాస్తు చేసుకోవాలంటే ముందుగా ఇంటికి సంబం2ధించి ప్లాన్‌ను మున్సిపాలిటీ వారికి సమర్పించాల్సి ఉంటుంది. దీనికి సంబంధిత మున్సిపాలిటీ నుంచి లైసెన్స్ పొందిన ఇంజనీరు ద్వారా ప్లాన్ గీయించాల్సి ఉంటుంది.




ఈ ప్లాన్ అందించేవారిని సర్వేయర్లు అంటారు. ఏదైనా ఓ వార్డులో ఇంటి నిర్మాణం చేపట్టిన సంబంధిత యజమాని సర్వేయర్లును సంప్రదించగానే దీనిని సదరు మునిసిపల్ అధికారులకు పంపుతారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, కొంతమంది సర్వేయర్లు కుమ్మక్కై నర్సంపేట పట్టణంలోని వార్డుల్లో నిబంధనలు సరిగా పాటించకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలనుకునే వారి దరఖాస్తులు వార్డు వెళ్లేలా పథకం పన్నినట్లు తెలుస్తోంది. ప్లానింగ్ దరఖాస్తులను పై అధికారులకు పంపించకుండా నిలిపివేస్తున్నాడని సమాచారం. అవి 15 రోజుల తర్వాత డీమ్డ్ కిందకు రావటం, మున్సిపాలిటీ నుంచి అనుమతులు రాకుండానే సదరు యజమానులు ఇంటి నిర్మాణాలను చేపడుతున్నారు. ఇలా అధికారులు, ఎల్‌టీపీలు, సిబ్బంది అందరూ కలిసి అక్రమ నిర్మాణదారులకు వంత పాడుతున్నారని, సదరు వార్డు ప్లానింగ్ లాగిన్ ఓ సారి పరిశీలిస్తే విషయమంతా బట్టబయలవుతుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

**వివరాలు తెలియవా.. లేక దాచిపెడుతున్నారా..?**

నర్సంపేట మున్సిపాలిటీ విభాగానికి వెళ్లి తమ ఇంటి నిర్మాణ అనుమతి దరఖాస్తు గురించి తెలుసుకోవాలంటే చుక్కలు చూడాల్సిందే! డబ్బులు మట్టుజెప్పారా.. అసలు మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లకుండానే అనుమతులు వచ్చేస్తాయి. లేదంటే.. ‘దరఖాస్తు తాజా పరిస్థితి ఇంటర్నెట్‌లో చూసుకోండి’ అని అధికారులు తాపీగా సమాధాన మిస్తారు. అసలు పట్టణంలో అనుమతులు లేని నిర్మాణాలు ఎన్ని ఉన్నాయి? షాట్‌ఫాల్ దరఖాస్తులు ఎన్ని ఉన్నాయి? డీమ్డ్ దరఖాస్తులు ఎన్ని ఉన్నాయి? అని అడిగితే సైట్ తెరుచుకోనప్పుడు తమకు మాత్రం ఎలా తెలుస్తుందని దురుసుగా వ్యవహ రిస్తున్నారు. సంబంధిత అధికారులకే సైటు తెరుచ్ కోనప్పుడు సామాన్యులకు ఎలా తెలుస్తుందన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలోని ప్రతి ఇంటి నిర్మాణానికి సంబంధించిన వివరాలు అధికారులు, సిబ్బంది వద్ద ఉన్నాయని, కానీ అసలు విషయాన్ని బయటపెడితే తమ వ్యవహారం బయట పడుతుందన్న ఉద్దేశంతో వివరాలను దాచిపెడుతూ అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతి కంపు**

నర్సంపేట పట్టణంలో డీమ్డ్ దరఖాస్తులు కొన్ని ఉన్నాయి. కావాలనే అనుమతులు ఆలస్యం చేస్తూ వీటిని డీమ్డ్ కిందకు వచ్చేలా చేస్తున్నారు. ఈ తతంగమంతా మున్సిపాలిటీ అధికారులు, డీమ్డ్ కింద ఉన్న దరఖాస్తుదారులు ఇళ్లు కట్టుకుంటున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తూ డబ్బులు దండుకుంటున్నారు. ప్లానింగ్ లాగిన్ ఓ సారి పరిశీలిస్తే అసలు విషయాలు బయటపడతాయి. డబ్బులు ఇచ్చుకోలేని వారి దరఖాస్తులను షాట్‌ఫాల్ అంటూ వెనక్కు పంపుతున్నారు. ఇలాంటివ.నర్సంపేట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతి కంపు కొడుతోంది. సంబంధిత విభాగాన్ని ఉన్నతాధికారులు పరిశీలిస్తే అవినీతిపరులు బండారం బయటపడుతుంది.

# స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి



**నర్సంపేట/ప్రజాజ్యోతి**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ తెలిపారు. దుగ్గొండి మండల కేంద్రంలో ఫిబ్రవరి 2 న హన్మకొండ లో జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరి సభ గోడ పత్రికను శుక్రవారం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన గౌడ కులస్తులకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలన్నారు.చేతి కుల వృత్తులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని పేర్కొన్నారు.బీసీ పేద బిడ్డలకు ప్రభుత్వం భూములు పంపిణీ చేయాలన్నారు.బీసీ లందరు ఏకమైతే రాజ్యాధికారం సాధ్యమౌతుందన్నారు.మహనీయుల ఆశయంతో ఫిబ్రవరి 2 న హన్మకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం (ప్రొఫెసర్ జయశంకర్ )లో జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరి సభ విజయవంతం చేయాలన్నారు.ప్రతి గౌడ కులస్తుడు తమ వంతు బాధ్యతగా తమ హక్కుల సాధన కోసం మనమేంతో మనకంత వాటాగా రాజ్యాధికారాన్ని చేపట్టెందుకు స్వచ్ఛందంగా తరలి రావాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో మోకు దెబ్బమండలం అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బూర హేమచంద్ గౌడ్, జిల్లా కక్కెర్ల సాంబయ్య గౌడ్, గైని మురళి గౌడ్, కామిశెట్టి ప్రశాంత్, బూర్గు బుచ్చయ్య,బూర్గుఅశోక్ గౌడ్, కక్కెర్ల రాజు గౌడ్, చంద్రగిరి రమేష్, గైని కుమారస్వామి గౌడ్,పొగాకు మోహన్ గౌడ్, ధోనికెలా రాజు, కాసగాని చందు,మాదారపు మధు, పొగాకు సమ్మయ్య, గుండెబోయిన కిషోర్,పిడిమల్లకోటన్న గౌడ్ పాల్గొన్నారు.

## 16వ వార్డులో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం

**కాలనీవాసులు అందించిన ప్రోత్సాహంతో అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేశాను.**
**రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ సహకారంతో మరింత అభివృద్ధి చేస్తా.**
**మీ తాజా మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్.**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 31.** 16వ వార్డు ప్రజలు నాపై ఎంతో నమ్మకంతో కౌన్సిలర్ గా భారీ మెజార్టీని కట్టబెట్టి అవకాశం కల్పించారు. నేను నా ఛాయ శక్తుల కాలనీ అభివృద్ధికి నిరంతరం పనిచేశాను. కాలనీలో ప్రధానంగా మౌలిక సదుపాయా %ఒ%లైన సిసి రోడ్లు,సైడ్ డ్రైనేజీల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని కాలనీలో కావాల్సిన వసతులు కల్పించాను.నాడు మనకు అధికారం లేకపోవడంతో కాలనీని అభివృద్ధి చేయొద్దని ఉద్దేశంతో అనేక రకాలుగా నన్ను ఇబ్బందులు పెట్టినారు. అభివృద్ధిని అడ్డుకున్నా రు. అయినప్పటి కీ, కాలనీవాసులంద రి సహకారంతో వారిపై విరోచితమైన పోరాటం చేసి అధికార పార్టీ వార్డుల కంటే ప్రతిపక్షంలో ఉన్న మన వార్డు అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉండేలా



చూశాను. మన కాలనీ నుంచే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి అధిక మెజార్టీని కట్టబెట్టారు. ఆ విషయం మన గౌరవ ఎమ్మెల్యే గారి దృష్టిలో ఉన్నది మన కాలనీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని నాకు హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మీ సహకారం ఇలానే అందిస్తే కాలనీని మరింత అభివృద్ధి చేస్తానని మీ అందరికీ మాటిస్తున్నాను.



## బిసిలు ఐక్యతతో యుద్ధభేరి సభ ను విజయవంతం చేయాలి

### రాజ్యాధికారం కోసం బీసీలు తరలి రావాలి

**పాలకుర్తి జనవరి31( ప్రజా జ్యోతి )** బీసీల రాజ్యాధికారం కోసం బీసీల ఐక్యతతో యుద్ధభేరి సభలు ఫిబ్రవరి 2 న హనుమకొండ లోని ఆర్ట్స్, సైన్స్ కళాశాల మైదానంలో జరుగు బీసీ రాజకీయ యుద్ధభేరి మహాసభ విజయవంతం చేయాలని, తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, నిరుద్యోగ జేఏసి కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో శుక్రవారం యుద్ధభేరి పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం బీసీ ఇంటలెక్చువల్ ఫోరం స్టేట్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ కూరపాటి రమేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ దుస్స శివశంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ పాల్గొని మాట్లాడుతూ రాజకీయ యుద్ధభేరి సభకు స్థానిక సంస్థల్లో 42 శాతం వాటా కోసం, బిసి బిడ్డల పొట్టకొడుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు కోసం, బీసీ కులాల రక్షణ కోసం బీసీ యాక్ట్ సాధన కోసం బిసిలందరూ దండెత్తి తరలిరావాలని కోరారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ డా" చందా మల్లయ్య, ముదిరాజ్ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి మామిండ్ల లక్ష్మణ్, వడ్డెర సంఘం మండల అధ్యక్షులు బొమ్మిశెట్టి ఎల్లేష్, నాయీ బ్రాహ్మణ సంఘం మండల ఉపాధ్యక్షులు జంపాల కృష్ణ, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు, కాటబత్తిని రమేష్, పెనుగొండ వెంకటేశ్వర్లు, సమ్మయ్య, కామారపు సునీల్, చిలకమారి శ్రీధర్, ఎనగందుల శ్రీనివాస్, పెనుగొండ సోమశేఖర్, వల్లాల సునీల్, అంజి తదితర కులసంఘ నాయకులు పాల్గొన్నారు

## పురపాలక సంఘంలో ప్రత్యేక అధికారి సమావేశం



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట పురపాలక సంఘం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ప్రత్యేక అధికారి సంధ్యారాణి ఆదనపు జిల్లా కలెక్టర్ (లోకల్ బాడిస్) వరంగల్ వారు సమావేశాన్ని ఉద్దేశంచి మాట్లాడుతూ పటటణంలోన్న 24 వార్డులలో పారిశుద్యం, నీట్ట సరఫర్య, స్ట్రీట్ లైట్స్, ఇతర సమసాల పై వచిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించినారు. 24 వార్డులను ఇంటి పన్ను , నల్లా పన్ను 100% వసూలు చేయాలనిఆదేశించినారు. ఇట్టట విషయంలో ఎలాంటి అలసట వ్యవహరించిన వారిపై శాఖపరమైన చరాలు తీసుకోనబడునుతెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ అధికారి .సంపత్ (ఐ/సి మేనేజర్) రాజేష్ (ఎ.ఇ ), కె కిరణ్ (జూ.అ), నాగరాజు, సానిటేషన్ ఇన్స్పెక్టర్, వార్డ్ ఆఫీసర్స్,పురపాలక సంఘం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ప్రభుత్వ పాఠశాల స్థలం కబ్జా

### కాపాడాలని విద్యార్థి సంఘాల డిమాండ్



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట పట్టణంలోని వడ్డెర కాలనీ ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల స్థలం కబ్జా కు గురి అవుతుందని విద్యార్థి సంఘ నాయకులు యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింత సిద్ధూ, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ముక రవిలుఆరోపించారు. శుక్రవారం సంబంధిత స్థలాన్ని సందర్శించి అనంతరం నాయకులు మాట్లాడుతూ స్కూలు గ్రౌండ్ చుట్టూ ఉండవలసిన గోడ లేదని,కొంత స్థలాన్ని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకున్నారనీ, అంతేకాదు స్కూల్ గ్రౌండ్ లో కిరాణా డబ్బా ఏర్పాటు చేశారన్నారు. స్కూల్ గ్రౌండ్ లో ఇసుక డంప్ చేసి ట్రాక్టర్లు ఆపుతున్నారని,అపరిశుభ్రంగా ఉండడంతో పందులు వస్తున్నాయనీ, దీంతో విద్యార్థులు భయాందోళన గురవుతున్నారనీ అన్నారు. అనంతరం జిల్లా అధికారి టీటీడీఓ సౌజన్య కు ప్రస్తుతం 65 విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారనీ, సుమారు పాఠశాల భూమి 20 గుంటల స్థలం ఉన్న స్కూల్ చుట్టూ ప్రహరీ గోడ లేనందున కబ్జా కు గురవుతుందని, ఆడపిల్లలకు టాయిలెట్స్ లేక ఇబ్బందులకు పడుతున్నారని ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. తక్షణమే స్పందించి గోడ ఏర్పాటుకు సహకరించాలని పిఓ రాస్తానని హామీ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, రమేష్ ,రాజేష్, వెంకటేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## చేపల చెరువుకు ఎసరు పెట్టిన దళారీ కుటుంబం..!

**వరంగల్,(ప్రజాజ్యోతి):** సొమ్ము ఒక్కరిది సోకు మరొకరిది అన్నట్టుంది వసంతపురం గ్రామ ప్రజల పరిస్థితి..ఆ ఊరిలో బెస్తవారు ఎవరు లేనందున గత ఐదు సంవత్సరాల నుండి ఆ ఊరిలొ ఉన్న ఒక్క దళారీ కుటుంబం మూడు చెరువులో ఉన్న చేపలను పడుతూ..సొమ్ము చేసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న గ్రామస్థులందరూ ప్రతి కుటుంబం తలా కోంత సొమ్మును జమా చేసి చేపలను తెచ్చి ఆ ఊరిలో ఉన్న మూడు చెరువులలో చేపలను కలపడం జరిగింది.విషయం తెలుసుకున్న ఆ దళారీ కుటుంబం ఊరి గ్రామస్థుల పై అక్రమ కెసులు పెడుతూ బెదిరింపులకు గురిచేస్తున్నారు.కావున సంబంధిత అధికారులు ఆ దళారీ కుటుంబం పై చర్యలు తీసుకొని మా వసంతపురం గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని "ప్రజాజ్యోతి దినపత్రిక" ద్వారా కోరుకుంటున్నారు



## భౌతిక శాస్త్రం టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయికి ఎంపికైన టీజిఆర్ఎస్ విద్యార్థినిలు



**కొడకండ్ల / జనగామ, జనవరి 31 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ భౌతిక శాస్త్రం ఫోరం వారి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి భౌతిక శాస్త్రం టాలెంట్ టెస్ట్ లో కొడకండ్ల టీజిఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినిలు బి.నాగ వైష్ణవి ద్వితీయ స్థానము, కె. మేఘన తృతీయ స్థానము పొందినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్యామ్ దిలీప్ కుమార్ తెలిపారు. ఫిబ్రవరి 04న నిర్వహించే జిల్లా స్థాయి భౌతిక శాస్త్రం టాలెంట్ టెస్ట్ లో విద్యార్థినిలు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీలను ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

## పదవీ విరమణ పొందిన ఆర్టీసీ సూపర్ వైజర్

### ఘనంగా సన్మానం చేసిన నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ

**నర్సంపేట/ప్రజాజ్యోతి**



నర్సంపేట ఆర్టీసీ డిపోలో 38సంవత్సరాలనుండి కండక్టర్ నుండి ట్రాఫిక్ సూపర్ వైజర్ వరకు వివిధ హోదాలలో సుదీర్ఘ కాలం ఆర్టీసీ లో విధులు నిర్వర్తించి నర్సంపేట డిపోలో ట్రాఫిక్ సూపర్ వైజర్ గా పదవీ విరమణ చెందిన దాసి సత్యనారాయణ ని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆఫీస్ సిబ్బంది తో కలిసి మెమెంటో మరియు శాలువా, పూల దండ తో సన్మానం చేసి ప్రత్యేక బహుమతితో పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం డిపో సూపర్ వైజర్లు, ఆఫీస్ స్టాఫ్, గ్యారజ్ స్టాఫ్, సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి సిబ్బంది డిపో ఉద్యోగులు అందరు శాలువాలు, పూల దండలు, ఫోటో మేమంటో లతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. మహిళా ఉద్యోగులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్, వరంగల్ రిజియన్ నుండి వివిధ డిపో లలో పనిచేస్తున్న సూపర్ వైజర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఐజేయు అధ్వర్యంలో సభ్యత్వ నమోదు

### ఐజేయు డైరీ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట/ప్రజాజ్యోతి**



నర్సంపేట ఎం ఏ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఐజేయు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కోదాటి గోపాలకృష్ణ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు రామచందర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి చేతుల మీదుగా డైరీ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీరాం రామచందర్ మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలను పరిష్కరించడంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) ముందుంటుందని ఆయన అన్నారు. నర్సంపేట నియోజకవర్గం లో యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక సభ్యుడు సైనికుని లాగ పని చేయాలని ఆయనసూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్ ఉపాధ్యక్షులు జన్నుస్వామి కార్యవర్గ సభ్యులు బొమ్మగాని సతీష్, జిల్లా నాయకులు పెరుమాండ్ల మధుసూదన్, కలికోట శ్రీధర్, కందుల శ్రీధర్, ఎండి బాబర్, నిమ్మకాయల నరేష్ ,తరాల రవితేజ, కుక్కమూడి గణేష్ ,సత్యనారాయణ, మోహన్, కిరణ్,జగదీష్, స్వామి, ప్రశాంత్, ప్రసాద్ రెడ్డి, రమేష్ ,రాజు హరిప్రసాద్, చంద్ పాషా, శ్రీనివాస్,సోమేశ్వర్,మోహన్ , వికాస్, కుమార్,జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## బీసీ గురుకులాలలో ఐదవ తరగతి ప్రవేశ దరఖాస్తులకు నేడే చివరి తేదీ



**కొడకండ్ల / జనగామ, జనవరి 31 (ప్రజాజ్యోతి) :** 2025 -2026 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు (ఫిబ్రవరి 01వ తేదీ) నేటితో చివరి తేదీ గడువు ముగుస్తున్నందున విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల మొండ్రాయి పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. స్నేహలత తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు కులం, ఆదాయం, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, కలర్ పాస్ ఫోటో తో మీసేవ కేంద్రాల్లో, ఆన్లైన్ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఎంపిక చేసిన కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

### జంగిలి రాజేశ్వరరావు దంపతులను సన్మానించిన ఆర్పి సంగీత..

**పరకాల జనవరి 31 (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణ కేంద్రంలో ఆర్టీసీ డ్రైవర్ గా మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని ఆర్టీసీకి ఎల్లవేళలా సేవలు అందించిన జంగిలి రాజేశ్వరరావు అనిత ల పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం బస్ డిపోయందు డిపో మేనేజర్ రవిచంద్ర ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. దగ్గరి మిత్రుడు పదవి విరమణ మహోత్సవానికి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఆర్ పి సంగీత హాజరై దంపతులకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్స్ కండక్టర్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

